https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 12 శుక్రవారం సెప్టెంబర్ 08 2023 https://vijayamdaily.com



విజయం
అక్షర సమరానికి నాంది..
https://vijayamdaily.com
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు : 12
శుక్రవారం సెప్టెంబర్ 08 2023
https://vijayamdaily.com



# కలిసిన 'ఆ ఇద్దరు'

## జెండా, ఏజెండా ఒక్కటే అంటూ వ్యాఖ్య

## ఖమ్మం నగరంలో ఆసక్తికర సన్నివేశం..



(ఖమ్మంరూరల్-విజయంన్యూస్)

ఖమ్మం జిల్లాలో రాజకీయం హీటెక్కింది.. పలువురు అగ్రనాయకులు పార్టీలు మారుతున్న నేపథ్యంలో రాజకీయం ఒక్కసారిగా హీటెక్కింది.. రాష్ట్ర వ్యాప్తంగా ఒక తరహాలో రాజకీయం ఉంటే, ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అందుకు భిన్నంగా రాజకీయాలు నడుస్తున్నాయి.. బీఆర్ఎస్ పార్టీలో కీలక నేతలు సైతం కాంగ్రెస్ వైపు వెళ్తున్న సందర్భంలో ఎలాంటి సంఘటన జరిగిన ఆసక్తిగానే కనిపిస్తుంది. దీంతో పాఠకులు, ప్రజలు ఎంతో ఆసక్తిగా చూస్తున్న పరిస్థితి కనిపిస్తుంది.. అలాంటి ఆసక్తికర సంఘటన గురువారం ఖమ్మం నగరంలో చోటు చేసుకుంది. ఏంటది..? ఏం జరిగింది..?

మిగతా 3లో..

# 'అజయ్' డే





## అభివృద్ధి ఖిల్లా..ఖమ్మం జిల్లా

- సుందరంగా ఖమ్మం నియోజకవర్గం
- ఊరూరికి బీటీ రోడ్లు.. గల్లిగల్లికి సీసీ రోడ్లు
- ఖమ్మం లకారంకు కొత్త శోభ
- మున్నేరు పై తీగల వంతెన..
- మున్నేరు వరద కట్టడికి ఆర్టీసీసీ వాల్ నిర్మాణం
- గోళ్లపాడు మురికిని తరిమిన నేత
- ఖమ్మం అభివద్దికి రూ.3వేల కోట్ల నిధులు
- వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్లు
- ఓపెన్ జిమ్ములు..అందమైన పార్కులు.. అహ్లాదాన్ని పంచే ప్రక్రతి వనాలు
- నాలుగేళ్లలో నలుదిక్కుల అభివృద్ధి
- ప్రజలతో షెబాస్ అనిపించుకున్న మంత్రి పువ్వాడ

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మంజిల్లా.. అభివృద్ధి జిల్లాగా మారిపోయింది.. ఖమ్మం గుమ్మం అన్ని జిల్లాలకు ఆదర్శమైంది.. అభివృద్ధికి అవదులు లేవు.. ఆయన విజన్కు తిరుగులేదు.. అద్భుతమైన నిర్మాణాలతో.. అకర్షనీయమైన కట్టడాలతో, అహ్లాదాన్ని పంచే పార్కులతో, సేదతీరేందుకు కావాల్సిన ప్రక్రృతివనాలతో ఖమ్మం రూపురేఖలను మార్చిన ఘనత ఖమ్మం ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడకే దక్కుతుందని చెప్పోచ్చు.. ఎనలేని అభివృద్ధిని ప్రజలు కనులారా చూస్తున్నారు.. ఆయన చేసిన సేవలు ఆదర్శ్ అనిపించేలా ఉన్నాయి.. ఎక్కడ చూసిన అభివృద్ధి.

6లో..

# పొంగులేటి జాగ్రత్త..నోరు ఆదుపులో పెట్టుకో : బీఆర్ఎస్

- ఎంపీగా గెలిచి ఖమ్మంకు ఏం చేశావ్
- ఒక్క శిలాఫలకమైనా చూపిస్తావా..?
- జిల్లా అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఏమి చేసిందో చెప్పండి
- చర్చకు సిద్ధమా..? ఎక్కడి రమ్మంటారు..?
- పొంగులేటి, కాంగ్రెస్ నేతలపై మండిపడిన బీఆర్ఎస్ నేతలు

2లో..



# భారత్ జోడో యాత్ర కాంగ్రెస్‌కు మలుపు..

- తెలంగాణకు కీలకంగా రాహుల్ జోడో యాత్ర పనిచేసింది
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్
- ఖమ్మం నగరంలో భారీ ప్రదర్శన
- అంబేద్కర్, రాజీవ్ గాంధీ విగ్రహాలకు నివాళ్లు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు

2లో..



# పొంగులేటి జాగ్రత్త..నోరు అదుపులో పెట్టుకో : బీఆర్ఎస్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే మంచిదని, ఏ నాడు కూడా ఖమ్మం అభివృద్ధి పై మాట్లాడని పొంగులేటి, జిల్లా అభివృద్ధి ప్రధాతైనా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పై విమ్మర్శలు చేయడం తగదని, ఇప్పటికైనా జాగ్రత్తగా మాట్లాడితే మంచిదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. గురువారం ఖమ్మం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సుడా చైర్మన్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు నాగరాజు, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు తాజుద్దీన్ , నాయకులు ఆకుల మూర్తి, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, షేక్ షేకీన, తోగరు భాస్కర్, ఉపేందర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పగడాల నాగరాజు మాట్లాడుతూ మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా అభివృద్ధి కీ కాంగ్రెస్ పార్టీ ఏమి చేసిందో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. మీరు చేసినది ఏమి ఐనా ఉంటే చెప్పుకోండి.... మా మంత్రి అజయ్ కుమార్ పై అబద్ధాలు, అసత్యాలు ప్రచారం చేస్తే సహిచబోమని స్పష్టం చేశారు. మీరు ఏమి చేస్తారో చెప్పుకోండి, మా పార్టీ పై ఆరోపణలు చేయడం ఎందుకని అన్నారు. జిల్లాలో 10కీ 10ఎమ్మెల్యే సీట్లు గెలుస్తాం అని చెప్పటడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం తెస్తాము అంటున్నారు.. మీ హయంలో ఇందిరమ్మ ఇళ్లలో జరిగిన అక్రమాలకు ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం భావితరాలకు మేలు జరిగే విదంగా అభివృద్ధి కార్యక్రమలు చేపడుతుందన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు మున్నేరు, గోళ్ళపాడు చానల్ సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోయారు, ప్రజల గురుంచి ఎందుకు ఆలోచించలేదన్నారు. మీకు నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు మీరు ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. జిల్లా నలుమూలల సీఎం కేసీఆర్ చొరవతో, మంత్రి పువ్వడా అజయ్ కుమార్ కృషితో 9ఏళ్లలో అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. జిల్లా అభివృద్ధి కి మంత్రి పువ్వాడ నాయకత్వం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. అజయ్ కుమార్ పై అసత్య ఆరోపణలు, అబద్ధాలు ప్రచారం చేస్తే రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఆకుల మూర్తి మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధోరణి మొత్తం వ్యాపార ధోరణి ఉంటుందన్నారు. ఆయన గురించి వెబ్ సిరీస్ తీయవచ్చని, ప్రజలు నవ్వుకోవడం ఖాయమని ఎద్దేవా చేశారు. నేను ఒక్కప్పుడు ఆయన అనుచరుడినే.. ఆయన అసలు స్వరూపం చూశాకే నిజం తెలిసిందన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్ పార్టీ ఎందుకు దూరం పెట్టిందో అందరికీ తెలుసన్నారు. ఉన్న పార్టీలోనే పార్టీ అభ్యర్థులు ఓడించాడని, అసలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎక్కడ నుండి పోటీ చేస్తాడో తెలుసా..? అని పశ్నించారు. ఇప్పటికీ ఆయనకే స్పష్టత లేదు. ఖమ్మంలో పోటీ చేస్తే డిపాజిట్లు కూడా రాదని అన్నారు. మీ వ్యాపార కోసం జిల్లాలో ఆత్మీయ సమ్మేళనాలు పెట్టారు. ఆత్మీయ సమ్మేళనాలలో ప్రకటించిన అభ్యర్థుల పరిస్థితి ఏమిటో పొంగులేటి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. పొంగులేటి ఎక్కడ పోటీ చేసిన ఓడించడం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

**పొంగులేటి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి : బచ్చు విజయ్**

గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌పై పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో ఉండి మీరు చేసిన నాసిరకంగా కాంట్రాక్టు పనుల పై మీ తమ్ముడు విజిలెన్స్ కు పిర్యాదు చేసాడని అన్నారు. ఎన్నో అక్రమాలకు పాల్పడిన మీరు సీఎం కేసీఆర్, మంత్రి పువ్వాడ అజయ్ పై ఆరోపణలు చేయడం గురువిందా సామెత గుర్తుకు వస్తుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తున్నాము.. మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎంత కుంభకోణం చేశారో తెలుసా..? అని అన్నారు. మీరు బ్యాంక్ లను మోసం చేసిన దొంగలు, రౌడీ షీటర్లను వెంట పెట్టుకొని తిరుగుతున్నారని ఆరోపించారు. మంత్రి పువ్వాడపై అసత్యాలు ఆరోపణలు చేస్తే రానున్న రోజుల్లో బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# భారత్ జోడో యాత్ర కాంగ్రెస్‌కు మలుపు



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

భారత్ జోడో యాత్ర ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, కాంగ్రెస్ పార్టీకి కీలక మలుపుగా మారిందని, ప్రభుత్వ ఏర్పాటుకు దోహదం చేసిందని జిల్లా అధ్యక్షుడు, నగర కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఎండీ.జావిద్ అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతంగా జరిగి మొదటి వార్షికోత్సవం అవుతున్న సందర్భంగా నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మయూరి సెంటర్ నుండి జడ్పీ అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా నగర కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ళ దుర్గ ప్రసాద్, మహమ్మద్ జావేద్ లు మాట్లాడుతూ గత సంవత్సరం సెప్టెంబర్ 7, 2022 న, నాయకుడు రాహుల్ గాంధీ చారిత్రాత్మకమైన భారత్ జోడో యాత్రను ప్రారంభించారు- ఇది మన దేశంలోని ఏ రాజకీయ నాయకులు చేయని సుదీర్ఘమైన పాదయాత్ర. 4,081 కిలోమీటర్లు, 12 రాష్ట్రాలు %ద% 2 కేంద్రపాలిత ప్రాంతాలు, 75 జిల్లాలు, 76 లోక్‌సభ నియోజకవర్గాలను కలుపుతూ 136 రోజుల యాత్ర ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసిందన్నారు. లక్షలాది మంది రాహుల్ ప్రేమ, ఐక్యత మరియు మతం, సంఘం, జాతి మొదలైన వాటికి అతీతంగా ప్రతి భారతీయుడిని ఏకం చేయాలన్న అచంచలమైన స్ఫూర్తితో ఆకర్షితులయ్యారు. ఆయన చేసిన ఈ ఆలోచనాత్మక చొరవ, మన దేశ రాజకీయాల గమనాన్ని మార్చివేసిందని తెలిపారు. ముఖ్యంగా, కర్ణాటక ఎన్నికల ఫలితాలు, యాత్ర తర్వాత, కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావాలనే ప్రజల సమిష్టి కోరిక బలంగా పెరిగిందని, భారత్ జోడో యాత్రలో, రాహుల్ 100 కంటే ఎక్కువ గ్రూప్ లతో ఇంటరాక్షన్‌లు, 275 ప్రణాళికాబద్ధమైన వాకింగ్ ఇంటరాక్షన్‌లు, 100 కార్నర్ మీటింగ్‌లు, 13 భారీ బహిరంగ సభలు, 12 ప్రెస్ కాన్ఫరెన్స్‌లు, అనేక ఆకస్మిక సమావేశాల ద్వారా కోట్లాది మంది మన తోటి ప్రజలతో తన అభిప్రాయాలను పంచుకున్నారని తెలిపారు. దేశం అంతటా. ఈ యాత్ర దేశంలోని ప్రధాన సమస్యలను, ధరల పెరుగుదల, నిరుద్యోగం, కుటిల వాదం, విభజన రాజకీయాలు, చైనా దురాక్రమణతో జాతీయ భద్రతకు భయంకరమైన ముప్పు వంటి వాటిని ప్రస్తావించింది. భారతదేశం యొక్క ఆలోచనను కాపాడటానికి రాహుల్ పట్టుదల, సంకల్పం బిజెపిని కలవరపెడుతోందని తెలిపారు. ప్రజాస్వామ్య భావాన్ని పునరుద్ధరిస్తోందని, యాత్ర ఈ ప్రభావం రాబోయే అన్ని రాష్ట్ర స్థాయి, జాతీయ ఎన్నికలపై తన ప్రభావాన్ని చూపుతుందని, పార్టీ కీర్తిని, పూర్వ వైభవాన్ని తీసుకువస్తుందని గట్టిగా నమ్ముతున్నాము అన్నారు. రాబోయే రోజుల్లో కార్యకర్తలు అందరూ కష్టపడి కేంద్రం, రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశలో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా ఐఎన్టీయుసీ అధ్యక్షులు కొత్తా సీతారాములు,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, ముప్వా విజయ్ బాబు డీసీసీబీ మాజీ అధ్యక్షుడు, బేబీ స్వర్ణ కుమారి, రామిరెడ్డి చరణ్ రెడ్డి,జిల్లా మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ అమర్జహాన్ బేగం,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా మైనారిటి అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య,పొంగులేటి ప్రసాదరెడ్డి,జిల్లా సోషల్ మీడియా కో కో ఆర్డినేటర్ బండి మాధవరావు, వైరా ఎల్ డీఎం ఇంచార్జ్ మద్దినేని రమేష్, కార్పొరేటర్లు మలీదు వెంకరేశ్వర్లు,లకావత్ సైదులు నాయక్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, కొప్పెర సరితాఉపేందర్, తోటకూర రవి శంకర్, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరావు, భోజడ్ల సత్యనారాయణ, గజ్జెల్లి వెంకన్న, జ్యోతిర్మయి, భవాని, పద్మ, పుష్పలత, దివ్య, నగర మైనారిటి, ఓబీసీ, ఎస్టీ, సేవాదళ్, ఐఎన్టీయుసీ అధ్యక్షులు అబ్బాస్, బాణాల లక్ష్మణ్, శంకర్ నాయక్, గౌస్, నరాల నరేష్ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్, నాయకులు, బోడా శ్రావణ్, ముజాహిద్దీన్, నగేష్, కందుకూరి వెంకటనారాయణ, బోడా వెంకన్న, పర్వత శ్రీనివాస్, సురేష్, కొంటెముక్కల నాగేశ్వరావు, దాసరి వెంకన్న, గుడిపల్లి గోపి, యస్వంత్, వాసిమ్, విప్లవ్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.



ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పో రేషన్, క్రైమ్, ఎడ్యూకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యూకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్,
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర మనందరి స్ఫూర్తి

### సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా పాలేరు నియోజకవర్గంలో ఘనంగా సంబరాలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సంవత్సరం పూర్తి చేసుకున్న పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం కేంద్రంలో మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని, కేక్ కట్ చేసి, స్వీట్ పంపిణీ చేశారు.. అనంతరం డాక్టర్.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్ర సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య, అలేటి రాంబాబు, సైదులు నాయక్, మీరాసాహెబ్, సీనియర్ నాయకులు ఎండీ.హాఫీజుద్దీన్, పెంద్ర అంజయ్య, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, మంకెన వాసు తదితరులు పాల్గొన్నారు.



**నేలకొండపల్లిలో**

కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా నేలకొండపల్లిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు హాజరయ్యారు. నేలకొండపల్లి మండలం కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో యాత్ర కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందన్నారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హాజరైయ్యారు.



## వరదలా పొంగిన ఉత్సాహం..

# వెల్లువెత్తిన ప్రజాభిమానం..

### మున్నేరుపై కరకట్ట నిర్మాణ మ్యాఫ్ ను పరిశీలించిన ఎమ్మెల్యే

(కూసుమంచి/ఖమ్మంరూరల్-విజయం న్యూస్)

పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి ప్రజాభిమానం వెల్లువెత్తుతోంది. రోజురోజుకు ఆయన పాలేరు నియోజకవర్గంలో ప్రజల అభిమానాన్ని పెంచుకుంటూ వెళ్తున్నారు. ప్రజలతో మమైకమై అందరితో మాట్లాడుతూ ప్రేమానురాగాలను పంచుతుండటంతో ప్రజల్లో ఒకింత నూతన ఉత్తేజం వస్తున్నట్లు కనిపిస్తోంది. అలాగే కందాళ ఉపేందర్ రెడ్డి యువతలో నూతన ఉత్సహాన్ని నింపుతున్నారు. దీంతో యువత మొత్తం ఆయనకు అభిమానులు గా మారిపోతున్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని ఓ గ్రామంలో యువత ఏర్పాటు చేసిన కృష్ణాష్టమి వేడుకలకు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి హాజరు కాగా యువతతో కలిసి ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతో యువకుల నూతన ఉత్తేజంతో ఉట్టికొట్టి, కర్రకు ఏర్పాటు చేసిన ఉట్టిని అందుకునే ప్రయత్నం చేశారు. చూసేందుకు చాలా చూడ ముచ్చటగా అనిపించింది.

**మున్నేరు కరకట్ట నిర్మాణ మ్యాఫ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే**

మున్నేరు వరద ముంపు నుండి మున్నేరు వాగు పరిహాహక ప్రాంత ప్రజల కోసం కరకట్ట నిర్మాణాన్నికి అనుమతులు తీసుకున్న త్వరత ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మరిసారి ఆప్రాంత పరిస్థితులను పరిశీలించటానికి,నిర్మాణ సానుకులతను అధ్యయనం చేయటానికి ఇరిగేషన్ అదికారులతో కలసి వెళ్లి సందర్శించారు. మున్నేరు వాగు కరకట్ట నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించటానికి వెళ్లిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఖమ్మం రూరల్ మండలం ప్రజలు అడుగుఅడుగునా .. నీరాజనం పలికారు. ఎప్పటికి మీకు రుణపడి ఉంటామని..ఎమ్మెల్యే ని ప్రజలు కొనియాడారు.

# కలిసిన ఆ ఇద్దరు నేతలు

**(మొదటిపేజీ తరువాయి..)**

ఒకాయన రాజకీయ చాణిక్యుడు.. అపర రాజకీయ మేథావి.. నాలుగు దశాబ్ధాలుగా రాజకీయాన్ని ఏకచత్రాధిపత్యం చేసిన నాయకుడు.. ఆయన నేటికి జిల్లాలో బలమైన నాయకుడే.. జనబలం కల్గిన ఆ నాయకుడు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. ప్రస్తుతం పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు అసక్తి కనబరుస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ టిక్కెట్ నిరాకరించడంతో కాంగ్రెస్ పార్టిలో చేరాలని కార్యకర్తలు, అనుచరులు తీవ్ర ఒత్తిడి తీసుకోస్తున్నారు. ఇదిలా ఉంటే మరోకాయన రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి.. కమ్యూనిస్టు మార్క్సిస్ట్ పార్టీ కుటుంబంలో జన్మించిన ఆ నాయకుడు శ్రమజీవి. చిన్నప్పటి నుంచి కష్టపడి పైకి వచ్చిన నాయకుడు.. పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి చెందిన ఆ నాయకుడు.. గత 10ఏళ్లుగా పార్టీని నమ్ముకుని పాలేరు నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. కార్యకర్తలకు భరోసానిస్తున్నారు.. ప్రస్తుతం పాలేరు టిక్కెట్ కోసం ప్రయత్నిస్తున్నారు.. అయితే గురువారం ఖమ్మం నగరంలోని ఎస్ పార్క్ లో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన ఆ ఇద్దరు నాయకులు ఒకరినోకరు ఎదురుపడ్డారు. దీంతో ఇద్దరు అప్యాయతగా పలకరించుకున్నారు.. రాజకీయాల గురించి మాట్లాడారు.. జెండా..ఏజెండా మనది ఒక్కటే సార్ అని రాయల నాగేశ్వరరావు, గెలుపు కూడా మనదేనని తుమ్మల నాగేశ్వరరావు చెప్పడంతో ఒక్కసారిగా కలియక హీట్ హెక్కింది. కొద్ది సేపు రాజకీయాల గురించి మాట్లాడుకున్న ఆ ఇద్దరు నేతలు ఆ తరువాత వెళ్లిపోయారు. ఈ సంఘనట చూసేవారికి చూడముచ్చటైంది.. అయితే ఇద్దరి కలయిక తో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఆనందంలో మునిగిపోయారు.

# తెలుగు సాహిత్య చరిత్రలో శాశ్వత సంతకం: మువ్వా

### ముఖ్య అతిథి టి.వి.పూర్ణచంద్రరావు



(ఖమ్మం-విజయంన్యూస్)

శిష్యునిగా శ్రీనివాసరావు తనకు ఆత్మీయంగా మెలిగాడని తాను ప్రారంభించిన 'దీపిక' పాఠశాల పత్రికలో మొదటి కవిత రాశాడని నేడు ఈ స్థాయి కవిగా ఎదగటంతో గురువుగా తానెంతో పొంగిపోతున్నానని ముఖ్య అతిథి టి.వి పూర్ణచంద్రరావు అన్నారు.. శ్రీశ్రీ, తిలక్, జాషువా వంటి కవుల కవితా ఛాయలు శ్రీనివాసరావు కవిత్వంలో గోచరిస్తాయని శ్రీనివాస రావు నుండి మరింత సాహిత్య సృష్టి జరగాల్సిన అవసరం ఉందని ఆయన ఆకాంక్షించారు. ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు సాహిత్యంపై వెలువడిన అనితరుడు వ్యాససంకలన పరిచయ సభ గురువారం ఖమ్మం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో వివిధ సాహిత్య సంఘాల ఆధ్వర్యంలో జరిగింది..ఇంతవరకు ఏ సాహిత్యంలోనూ ఒక కవి రచనలపై ఇంతటి సంకలనం రాలేదనటంలో ఎలాంటి సందేహం లేదని వక్తలు ముక్త కంఠంతో శ్లాఘించారు. అనితరుడు..366 మంది చేయి తిరిగిన సాహిత్య కారుల మేథస్సు నుండి జనించిన 1300 పేజీల వ్యాస సంకలన ఉద్గ్రంథం, మువ్వా శ్రీనివాసరావు సమాంతరఛాయలు, 6ఎలిమెంట్, వాక్యాంతం, వైరాయణం కావ్య సంకలనం సంకలనాలపై వివిధ రంగాల మేధావులు రాసిన వ్యాసాల సమాహారమే "అనితరుడ"ని సభాధ్యక్షులు ప్రముఖ విద్యావేత్త రవి మారుత్ పేర్కొన్నారు. పల్లె జీవనం,మానవ జీవన వైచిత్రి, వాక్యానికి అంతం లేదనటం,ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా జన్మను మారణ,దారుణ జన్మమంటూనే నిందా స్తుతి చేయటం వస్తువులుగా కవి వెలువరించిన నాలుగు కావ్య సంపుటులపై విశ్లేషణ,సమీక్ష,చర్చ చేయబడిన వ్యాస సంపుటి "అనితరుడు" అని విశ్వవిద్యాలయాలు కవి రచనలపై విరివిగా పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందని ప్రముఖ విద్యావేత్త ఐ.వి.రమణారావు స్పష్టం చేశారు.. అనంతరం ముఖ్య అతిథి, అతిథులను ఘనంగా సన్మానించారు. అనంతరం కీర్తి పురస్కార గ్రహీత కథకుడు రాచమళ్ళ ఉపేంద్ర ను ప్రత్యేకంగా సత్కరించారు..ఈ కార్యక్రమంలో సమన్వయకర్త అట్లూరి.వెంకటరమణ, కన్నెగంటి.వెంకటయ్య, పొత్తూరి.సీతారామారావు, వివిధ సంఘాల బాధ్యులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఉరిమళ్ళ సునంద,నామా పురుషోత్తం, కటకోర్ఘ్యల రమేష్,బుక్కా సత్యనారాయణ, తోట సుభాషిణి, పాలపర్తి హవీలా, అయితగాని. జనార్ధన్ ,కోంద్రు. బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు..

vijayam_daily vijayam_telugu vijayam_news విజయం



## శ్రీరామ గిరిలో విజయ బాయి పర్యటన

**ఏన్కూరు, సెప్టెంబర్ 7 (విజయం న్యూస్)**

మండల పరిధిలోని శ్రీ రామగిరి గ్రామంలో గురువారం ఉదయం వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు భానోత్ విజయభాయి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమెకు గ్రామస్తులు స్వాగతం పలికారు. మార్నింగ్ వాక్ కార్యక్రమములో భాగంగా విజయబాయి ఇంటింటికి తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు. పక్కా గృహాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు తదితర సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. పొలాలకు వెళ్లే కూలీలతో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనిఅన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టబోయే సంక్షేమ పథకాలను ఆమె గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఏన్కూరులో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**ఏన్కూరు, సెప్టెంబర్ 7(విజయం న్యూస్):**

మండల వ్యాప్తంగా గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే తమ తమ ఇళ్ళలోను, దేవాలయాల్లోనూ ప్రత్యేక పూజలు చేశారు. బాద్రపదమాసంలో కృష్ణపక్షంలో ఎనిమిదవ రోజు అష్టమినాడు శ్రీకృష్ణ జన్మాష్టమిని జరుపుకుంటారు. శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులు గోపిక, కృష్ణుని వేషధారణలో అలరించారు. ఆకట్టుకున్నారు. శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఏన్కూరు, టిఎల్ పేట, గార్లఒడ్డు, తిమ్మరావుపేట, జన్నారం, నాచారం తదితర గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.

## కాంగ్రెస్ నేతకు అండగా రాకేశ్ దత్త..

### పరామర్శతో పాటు మనోస్తైర్యాన్ని కలిపించిన బీసీ సంఘం విద్యార్థి విభాగ రాష్ట్ర నేత రాకేశ్ దత్త

**(ఖమ్మం-విజయంన్యూస్)**

ఖమ్మం నగరంలోని 3 టౌన్ పరిధిలో గల శ్రీనివాస్ నగర్‌కి చెందిన యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం గంగాధర్ గత కొద్దీ రోజులుగా అనారోగ్యం బారిన



పడటంతో ఈ విషయం తెలుసున్న బీసీ సంఘం రాష్ట్ర విద్యార్థి శంఘ నాయకుడు రాకేష్ దత్త గంగాధర్ ను పరామర్శించారు. సొమ్మి ఫౌండేషన్ అద్వర్యంలో ఒక క్వింటా బియ్యంను అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు..ఈమేరకు రాకేష్ దత్త మాట్లాడారు.. గంగాధర్ తనకు సోదర సమానమని ఇలాంటి విపత్కర సమయంలో పార్టీలకి అతీతంగా వచ్చి వారి కుటుంబాన్ని ఆదుకుని సహయం చేయాలనే తలంపుతో తనవంతుగా వారీ కుటుంబానికి చేయూతను అందించడంజరిగిందన్నారు. ఈకార్యక్రమంలో బీసీ సంఘం టౌన్ ప్రెసిడెంట్ గోనె శ్రీ శ్రీ, ఉప్పిభాయ్, యువనాయకుడు నవీన్,మహేష్, అనిల్, నరేష్, సునీల్,యువత పాల్గొన్నారు.

# జిగేల్ అనిపించేదంతా అభివృద్ధి కాదు..!

- తొమ్మిదిన్నరేళ్లలో బీఆర్ఎస్ చేసింది శూన్యం
- జిల్లా కాంగ్రెస్ నాయకులు మువ్వా విజయబాబు
- మూడవ డివిజన్‌లో కొనసాగిన గడప గడపకు కాంగ్రెస్

**(ఖమ్మం-విజయంన్యూస్):**



జిగేల్ అనిపించేలా నాలుగు వీధిలైట్లు ఏర్పాటు చేయడం.... మూడు రోడ్లు వేయడం.... ఒకటి రెండు కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వడం అభివృద్ధి కాదని జిల్లా కాంగ్రెస్ నాయకులు డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు పేర్కొన్నారు. మూడవ డివిజన్ లో బుధవారం ప్రారంభమైన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం గురువారం కూడా కొనసాగింది. డివిజన్ లోని ప్రతి గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మువ్వా మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నరేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఖమ్మం నియోజకవర్గానికి చేసింది శూన్యమని విమర్శించారు. ఎంతోమంది అర్హులున్నా వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని మండిపడ్డారు. వృద్ధాప్య, వితంతు పెన్షన్లు ఇవ్వడంలోనూ కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇళ్లు లేని నిరుపేదలందరికీ రూ. ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు, అర్హులైన వారందికీ రూ.4వేల పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఆశీర్వాదించాలని స్థానిక ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్, నాయకులు మందడపు తిరుమలరావు, బోడా శ్రావణ్ కుమార్, చంద్రం, కాంపాటి వెంకన్న, నరాల నరేష్, మాలోత్ రాము తదితరులున్నారు.



# ఖమ్మంలో ఏటీఎంల దొంగల అరెస్ట్

- ఏటీఎంల నుంచి డబ్బులు దోచుకుంటున్న ముఠా సభ్యులు
- పక్కా ప్లాన్ వేసి అరెస్టు చేసిన వన్ టౌన్ పోలీసులు
- వివరాలు వెల్లడించిన ఖమ్మం వన్ టౌన్ సిఐ

**(ఖమ్మం క్రైం-విజయం న్యూస్)**



జిల్లాలో ఏటీఎంల నుంచి డబ్బులు కొల్లగొడుతున్న ఓ ముఠా ను ఖమ్మం వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం వన్ టౌన్ సిఐ స్వామి తెలిపారు. గురువారం వన్ టౌన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ముగ్గురు ముఠాసభ్యులను ఖమ్మం వన్ టౌన్, సిసియస్ పోలీసులు బుధవారం పట్టుకున్నారు. 1) హర్యానా రాష్ట్రం తహశీల్ మేవు జిల్లాకు చెందిన వారిస్, 2)ఉత్తరప్రదేశ్ రాష్ట్రంహామీర్ పూర్ తాసీల్ కు చెందిన నిషాద్ రాధేశ్యామ్, 3) నిషాద్ సంజయ్ లుగా గుర్తించినట్లు తెలిపారు. ఈ ముఠా సభ్యులు ఏటీఎంల నుంచి డబ్బులు దోచుకున్నట్లు పోలీసుల విచారణలో తేలిసిందని అన్నారు. నగరంలోని ప్రవేటు బ్యాంక్ ఏటీఎంలో డబ్బు కాజేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైందని తెలిపారు. ఈ ముఠా సభ్యులు హరియాణా రాష్ట్రం తహశీల్ మేవ్ జిల్లా పిప్రోలి గ్రామం, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, బట్‌పుర్తండా జలాలా, కురారా ఠానా గ్రామం, భామిలి పోస్ట్, హమీర్‌పూర్ తాసిల్ ప్రాంతాలకు చెందిన వ్యక్తుల ద్వారా బ్యాంక్ ఖాతాలు ప్రారంభించి వారి ఒక్కొక్కరి ఖాతాలలో ముప్పై నుండి నలబై వేల వరకు డబ్బు జామ చేస్తారు. వారి ఏటియం కార్డులు తీసుకుంటారు. ఇలా ఏటీఎం కార్డులు తీసుకుని చోరీలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ ముఠా సభ్యులు జట్టుగా ఏర్పడి ఒకరు ఏటీఎం లోపలకు వెళ్లి యధావిధిగా డబ్బులు డ్రా చేస్తారు. డబ్బులు ఏటియం మిషన్ నుండి కొద్ది పాటి కనిపించే వరకు బయటకు వస్తున్న క్యాష్ ను చేయి అడ్డుపెట్టి నిలిపేస్తారు. రెండు సార్లు బిప్ శబ్దం రాగనే డబ్బులు తీసుకుంటారని అన్నారు. ఇలా చేయడం వల్ల యంత్రంలో నుంచి నగదు బయటికి వస్తుందే కానీ.. సంబంధిత ఖాతాదారుడి ఖాతాలో మాత్రం లావాదేవీలు విఫలం అయిందని రిసెప్ట్ వస్తుందన్నారు. వేంటానే కస్టమర్ కేర్ కు కాల్ చేసి విషయం చెపుతారు. 15 రోజుల్లో తిరిగి వారి ఖాతాలో నగదు జామ అవుతుందని, ఇలా వచ్చిన సొమ్మును ముఠా సభ్యులు, వాటాగా పంచుకుంటారని పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం స్టేషన్ రోడ్డులో గల సంభాద్రి బ్యాంక్ ఏటియం వద్ద వలపన్ని పట్టుకున్నామని తెలిపారు. వీరి నుంచి 34 ఏటీఎం కార్డులు, రూ.15 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# రాహుల్ జోడో యాత్ర దేశ రాజకీయాల గమనాన్ని మార్చివేసింది

- శేరిలింగంపల్లి జోడో వార్షికోత్సవ కార్యక్రమంలో పొంగులేటి

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర దేశ రాజకీయాల గమనాన్ని మార్చివేసిందని, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకుని రావాలనే బలం పెరిగిందని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. జోడో యాత్ర చేపట్టి ఏడాది పూర్తైన సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమాన్ని శేరిలింగం పల్లిలోని కొండాపూర్ లో రఘునాథ్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న పొంగులేటి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కీర్తి, పూర్వవైభవాన్ని తిరిగి తీసుకువచ్చేందుకు యాత్ర ఎంతగానో దోహదపడిందని పేర్కొన్నారు. ప్రతి భారతీయుడిని ఏకం చేయాలనే స్పూర్తితో ఈ యాత్ర కొనసాగిందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసుకుని ఈ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేయడంలో రాహుల్ గాంధీ నూటికి నూరు శాతం సఫలీకృతులయ్యారన్నారు. యాత్ర తర్వాత పూర్తిగా భారతదేశంలో పరిస్థితులు మారిపోయాయన్నారు. ప్రస్తుతం దేశం యావత్తు కాంగ్రెస్ కావాలని కోరుకుంటుందని ఇందుకు ఉదాహరణ ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికల్లో హస్తం పార్టీ అధికారం రావడమేనన్నారు. మత విద్వేషాలు సృష్టించే బీజేపీ పార్టీకి అటు కేంద్రంలో, మభ్యపు మాటలతో గారడీ చేస్తున్న బీఆర్ఎస్ కు ఇటు రాష్ట్రంలో కాలం చెల్లే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ పిడమర్తి రవి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ కార్పోరేటర్ ప్రోద్బలంతోనే మాపై దాడి

## దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
## విలేకరుల సమావేశంలో బాధితులు పేరసాని సత్యనారాయణ ఆయన కుటుంబ సభ్యులు

**ఖమ్మం, సెప్టెంబర్ 7(విజయంన్యూస్):**




ఖమ్మంనగరంలో కార్పోరేటర్‌గా పనిచేస్తున్న మిక్కిలేని మంజుల భర్త మిక్కిలేని నరేందర్ ప్రోద్బలంతోనే మాపై కొందరు వ్యక్తులు దాడి చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. కారులో వచ్చి కిడ్నాప్ చేసి గదిలో బంధించి, దాడిచేసి బలవంతంగా భూమిని అమ్మినట్టు బాండ్ పేపర్లపై సంతకాలు చేయించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పేరసాని సత్యనారాయణ ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పేరసాని సత్యనారాయణ, ఆయన కుటుంబ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ... ఖమ్మం నగరం కవిరాజు నగర్ లోని నివాసముంటున్నామని, వ్యాపారం నిమిత్తం 2016లో అదే కవిరాజ్ నగర్ కు చెందిన కర్నాటి సీతారాముల వద్ద రూ.3 వడ్డీకి రూ. 8.5 లక్షలు అప్పుగా తీసుకున్నామని, దానికి సంబంధించి, మా భూమికి చెందిన ఒరిజినల్ పాస్ బుక్, రెండు ఖాళీ చెక్కులు, ఒక ప్రాంసరి నోటు సంతకాలు చేసి తీసుకున్నారని ఆరోపించారు. కామేపల్లిలోని సర్వే నెంబర్ 244/4లో గల ఎ?? 2.27 కుంటల భూమికి వచ్చే కౌలుతో పాటు, వడ్డీ డబ్బులు కూడా కడుతున్నామని తెలిపారు. అయినా ఇంకా రావాలని వేధిస్తున్నారని వాపోయారు. ఈ నెల సెప్టెంబర్ 5న కాంగ్రెస్ కార్పోరేటర్ భర్త మిక్కిలినేని నరేంద్ర, కర్నాటి సీతారాములు అనుచరులు సర్దార్, సురేష్ కత్తులతో వచ్చి బెదిరించారని ఆరోపించారు. మరలా సెప్టెంబర్ 6న సాయంత్రం 4 గంటలకు మిక్కిలినేని నరేంద్ర అనుచరులు కర్నాటి సీతారాములు, సర్దార్ సురేష్ లు వచ్చి నన్ను, నా కొడుకు కిషోర్ ను కొట్టి బలవంతంగా కారులో ఎక్కించుకొని మిక్కిలినేని నరేంద్ర అపార్ట్మెంట్ కు తీసుకువెళ్లి సెల్లార్ రూమ్ లో బంధించి రాత్రి వరకు ఉంచి, మా భూమిని కల్తీ బుచ్చయ్య అనే ఎస్టీ అతనికి, ఆయన లేకుండానే 100 రూపాయల బాండ్ పేపర్ పై రూ. 40 లక్షలకు అమ్మినట్లు బలవంతంగా దాడి చేసి సంతకాలు చేయించుకున్నారని ఆరోపించారు. సుమారు కోటి రూపాయల విలువచేసే భూమిని అక్రమంగా ఆక్రమించుకునేందుకు చేస్తున్న కుట్రపై జిల్లా అధికారులు స్పందించి విచారణ చేసి న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో భార్య నాగమణి, కొడుకు కిషోర్, కూతురు ప్రియాంక పాల్గొన్నారు.



## కూసుమంచిలో ఘనంగా అల్లిక జన్మదిన వేడుక.. చిత్రపటానికి పాలాభిషేకం..

**కూసుమంచి, సెప్టెంబర్ 7(విజయం న్యూస్):**

బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, పాలేరు బీఎస్పీ అభ్యర్థి డాక్టర్ అల్లిక వెంకటేశ్వర రావు యాదవ్ 51వ జన్మదిన వేడుక కూసుమంచి మండల కేంద్రంలో అల్లిక యువసేన అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లిక యువసేన నాయకులు గ్రామస్తుల సమక్షంలో కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం అల్లిక వెంకటేశ్వర రావు యాదవ్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అల్లిక యువసేన నాయకులు మాట్లాడారు.. రాబోయే ఎన్నికల్లో పాలేరు గడ్డపై నీలి జెండా ఎగరేలా ఎస్సీ ఎస్టీ బీసీ కు ఏకం కావాలన్నారు. చిన్నప్పటి నుండే పోరాట పటిమ కలిగిన వ్యక్తి అల్లిక వెంకటేశ్వర రావు యాదవ్ అని కొనియాడారు. బహుజన నాయకుడైన అల్లికను గెలిపిస్తే బహుజనులు సమస్యలు తీరుతాయని ఒక్కాణించారు. ఈ వేడుకలో అల్లిక యువసేన అల్లిక నాయకత్వం వర్ధిల్లాలి , బీఎస్పీ జిందాబాద్ , ఆర్ఎస్పి జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అల్లిక యువసేన నాయకులు రఘు , అనిల్ ,బీఎస్పీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడీ, కేసిఆర్ ఆర్థిక విధానాలపై పోరాటాలు-పోతినేని

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**



నూతన ఆర్థిక విధానాలు ఫలితంగానే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకాయి అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ఆరోపించారు. గురువారం సీపీఎం పార్టీ త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ లో జరిగిన జనరల్ బాడీ సభలో ఆయన మాట్లాడా రు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విపరీ తంగా బిజెపి పాలనలో పెరిగాయి అని విమర్శించారు.భారత దేశంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం వస్తే మతల మధ్య చిచ్చు పెట్టి మతోన్మాదం పెరిగి దేశ అంతా అల్ల కల్లోలం కావడం ఖాయమని పేర్కొన్నారు ఆయన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతము ప్రకారము మతాలు మధ్య రాజకీయ చిచ్చు పెట్టి దేశంలో అశాంతి వుండే విధంగా ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం చేస్తుంది అని ఆరోపించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఈ రెండు కవలు పిల్లలు అని, ఆర్ఎస్ఎస్ ఆదేశాలు మేరకు మైనార్టీలపై దాడులు చేస్తున్నారు అని ఆరోపించారు. బిజెపి దేశంలో రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగింది అని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏమి తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. హిందువులు పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయ ంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారు అని విమర్శిం చారు. ఒక పక్క నూతన ఆర్థిక విధానాల తో దేశంలో సంక్షోభం ఏర్పడింది అని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకి రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ లో కెసిఆర్ ప్రభుత్వం హయాంలో కూరగాయలు ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి అని విమర్శించారు. రాబోయే కాలంలో మోడీ, కెసిఆర్ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా జరగబోయే ప్రజా ఆందోళనలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు . ఈ సభలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, త్రీ టౌన్ కార్యదర్శి భుక్యా శ్రీనివాస్ రావు, పార్టీ కార్పోరేటర్ యర్రా గోపి , నాయకులు బండారు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## వైరా బిజెపి అభ్యర్థిత్వానికి బీపీ నాయక్ దరఖాస్తు

రాష్ట్ర పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసిన బీపీ నాయక్ తరలివచ్చిన కార్యకర్తలు

**(వైరా-విజయం న్యూస్)**

బిజెపి రాష్ట్ర పార్టీ సూచనల మేరకు వైరా శాసనసభ బిజెపి అభ్యర్థిత్వానికి రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, వైరా అసెంబ్లీ బిజెపి నేత బీపీ నాయక్ దరఖాస్తు చేశారు. అనంతరం రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ ఆశీస్సులను తీసుకున్నారు. నియోజకవర్గంలోని పలు మండలాల నుండి ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోసూరి గోపాలకృష్ణ, నల్లబోతుల రమేష్, ధనసరి శ్రీను, బిజెపి ముఖ్య నాయకులు కొలిపాక శ్రీదేవి, భూక్యా సుజాత, నరకుళ్ళ వెంకటేశ్వరరావు, దుద్దుకూరి కార్తీక్, జాలే శ్రీను, వీసం వెంకటేశ్వర్లు, మేకల మల్లేష్, గుగులోత్ శశికిరణ్, ఈసం రమేష్, జ్యోతి, జిత్తా నాయక్, ధరావత్ వినోద్, తురక అనిల్, దిలీప్, రెంటపల్లి నారాయణ, సిల్వా రాజు, బాలకృష్ణ, వెంకన్న, అంజి బాబు, బాబు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్లమెంటరీ కామర్స్ కమిటీ సభ్యులుగా ఎంపీ నామ



## నామకు పలువురు నేతల అభినందనలు

**ఖమ్మం, సెప్టెంబర్ 07(విజయంన్యూస్):**

వాణిజ్య శాఖకు సంబంధించిన పార్లమెంటరీ స్టాండ్ కమిటీ సభ్యులుగా బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు రాజ్యసభ సెక్రటేరియట్ నుంచి అధికారికంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్‌లోని ప్రొసీజర్, కండక్ట్ ఆఫ్ బిజినెస్ రూల్ 269 లోని సబ్-రూల్ (1) ప్రకారం డిపార్ట్మెంట్ ఆఫ్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆఫ్ కామర్స్‌లో ఎంపీ నామ నాగేశ్వరరావును సభ్యునిగా నామినేట్ చేస్తున్నట్లు ఆదేశాల్లో పేర్కొన్నారు. నామ నాగేశ్వరరావును పార్లమెంటరీ కామర్స్ కమిటీ సభ్యులుగా నియమించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు నామకు అభినందనలు తెలిపారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆశీర్వదించి, ఆకాంక్షించారు.

# ‘అజయ్’ దే



**గల్లీలో డ్రైనేజీలు..వీధుల్లో సీసీ రోడ్లు.. బజార్లకు బీటీ రోడ్లు..గ్రామాలకు రెండు లైన్ల రహదారులతో ఖమ్మంగుమ్మం అభివృద్ధి గమ్యంగా మారిపోయింది.. రాష్ట్ర రాజదాని తరువాత అభివృద్ధి విషయంలో రెండవ స్థానం సాధించిందనే చెప్పాలి. అంతటి అభివృద్ధికి కారణం ఖమ్మం నగరానికి మంత్రి పదవి రావడం. ఆ పదవి పొందిన పువ్వాడ అజయ్ కుమార్ నాలుగేళ్లు పూర్తి చేసుకుని ఐదోవ సంవత్సరానికి అడుగుపెడుతున్న సందర్భంగా ‘విజయం’ ప్రతినిధి అందించే ప్రత్యేక కథనం..**

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత కీలకమైన ప్రాంతం ఉమ్మడి ఖమ్మం జిల్లా.. ఎన్నో వనరులకు నిలయంగా మారిన ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ రాకమునుపు అభివృద్ధి విషయంలో వెనకబడి ఉంది.. పాలేరు,మధిర, ఇల్లందు, పినపాక, భద్రాచలం లాంటి పుణ్యక్షేత్రాలున్న నియోజకవర్గాలు కరువుప్రాంతాలుగా వీరాజిల్లాయి. ఖమ్మం, కొత్తగూడెం లాంటి నగరాలు, పట్టణాలు సైతం అభివృద్ధికి నోచుకోలేదు. ఉమ్మడి రాష్ట్రాల్లో ఉన్న బడ్జెట్ కు, అందులో నుంచి వచ్చే అరకోర నిధులతో ఆనాటి ప్రభుత్వాలు కొంత మేరకు అభివృద్ధి చేసినప్పటికి శాశ్వత పరిష్కారాలకు నోచుకోలేదు. కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం మన రాష్ట్రం, మన నిధులు, మన నీళ్లు అన్నట్లుగా వరదలా వచ్చిన నిధులతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధిబాటలో నడిపించారు. గత ఐదేళ్ల క్రితం మంత్రిగా పనిచేసిన తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లాకు రూపురేఖలు తీసుకోస్తే, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం నియోజవర్గాన్ని రూపుమార్చేశారు. సెప్టెంబర్ 8, 2019న మంత్రిగా సీఎం కేసీఆర్ కేబినెట్ లోకి వచ్చిన పువ్వాడ అజయ్ కుమార్, రవాణాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుంచి ఖమ్మం నియోజకవర్గం రూపురేఖలను మార్చేశారు. లక్షల కోట్ల బడ్జెట్ ను ఖమ్మం జిల్లాలకు తీసుకొచ్చిన ఖమ్మం నగరంతో పాటు ఖమ్మం నియోజకవర్గం, మిగిలిన 9 నియోజకవర్గాల్లో అదే స్థాయిలో బడ్జెట్ ను కేటాయించి అభివృద్ధికి సహాకరించారు.


దీంతో ఖమ్మం నగరం ఎక్కడ చూసిన జిగేల్ అనిపించే విధంగా అభివృద్ధి కనిపిస్తోంది. ఖమ్మం నగరంలో అద్భుతమైన ప్రధాన సెంటర్లను తయారు చేశారు. జడ్పీసెంటర్ లో డాక్టర్ అంబేద్కర్ నిలువెత్తు విగ్రహాన్ని అవిష్కరించి అంబేద్కర్ సెంటర్ గా మార్చేసి, జడ్పీసెంటర్ అనే పాత పేరును మార్చేశారు.

## నాడు మురికి కూపంగా..నేడు అహ్లాదంగా

ఖమ్మం నగరంలోనే అత్యంత దుర్మార్గమైన మురికి కాలువ ఎద్దైనా ఉందంటే అది గోళ్లపాడు చానల్ అని చెప్పోచ్చు. గతంలో అనేక ప్రభుత్వాలు పనిచేసిన గోళ్లపాడు చానల్ గురించి మాత్రం ఎవరు స్పందించలేదు. కానీ తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ కు మంత్రి పువ్వాడ అజయ్ గోళ్లపాడు చానల్ గురించి చెప్పడంతో ఆయన తక్షణమే నిధులు మంజూరు చేసి గోళ్లపాడు చానల్ ను అద్భుతంగా తీర్చిదిద్దారు. నాడు మురికి కూపంగా ఉన్న గోళ్లపాడు చానల్ దుర్గందాన్ని వెదజల్లుతే, నేడు సుగంధాన్ని వెదజల్లుతున్నట్లు కనిపిస్తుందని స్థానికులు చెబుతున్నారు. అలాగే అనేక ప్రాంతాల్లో డ్రైనేజీలను అండర్ గ్రౌండ్ చేసి, ఖాళీ స్థలం దొరికిన చోట పట్టణ ప్రకతి వనాలనున ఏర్పాటు చేయడం జరిగింది. అంతే కాకుండా అహ్లాదాన్ని పంచేందుకు పార్కుల్లో చిన్నపిల్లల ఆటవస్తువులు, అన్ని ప్రాంతాల్లో ఒపెన్ జిమ్, ప్రతి వాడకు నాన్ అండ్ వెజ్ మార్కెట్ యార్డులను నిర్మాణం చేసి ప్రజలందరు సమానమే అన్నట్లుగా అద్భుతంగా ఏర్పాటు చేశారు.

## అభివృద్ధి ఫలాలు ఇవ్వే..


**మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం నియోజకవర్గంలో అభివృద్ధి చేసిన పనులు పరిశీలిస్తే గోళ్లపాడు చానల్ అధునీకరణ, ధంసలాపురం ప్లై ఓవర్, లకారం ట్యాంక్ బండ్, లకారం కేబుల్ వంతెన, సుందరీకరణమైనటువంటి పార్కులు, ఐటీ హబ్, సుడా పార్క్, రహదారుల విస్తరణ, అంతర్గత రోడ్లు విస్తరణ, డ్రైనేజీల ఏర్పాటు, సెంట్రల్ లైటింగ్, డివైడర్ల సుందరీకరణ, త్రాగునీటి వసతి, మురుగునీరు తొలగింపు, పేదవాడికి సొంతంటికల, నూతన కలెక్టరేట్, నూనత బస్టాండ్, రైత గోడౌమ్స్, మెడికల్ కళాశాల, నూతన కలెక్టరేట్, మున్సిపాలిటీ లాంటి ఎన్నో కట్టడాలు మంత్రి పువ్వాడ చేసినవే. మున్నేరుపై మూడు చెక్ డ్యామ్ ల నిర్మాణం, మున్నేరుకు ఆర్సీసీ వాల్ నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వరదల సమయంలో స్వయంగా పర్యవేక్షణ చేయడం, ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవడం, ఎన్డీఆర్ఎఫ్, గజఈతగాళ్లను ఏర్పాటు చేయడం, ప్రజలందరికి భోజన వసతులను చూసుకోవడం, భారీ వరదలు వచ్చినప్పటికి ఒక్క ప్రాణ నష్టం కల్గకుండా చర్యలు తీసుకోవడం ఆయన కష్టానికి తగిన ఫలితంగా చెప్పుకోవచ్చు. ఖమ్మం నియోజకవర్గానికి రూ.3వేల కోట్లు, ఖమ్మంజిల్లాకు 30వేల కోట్ల నిధులను మంజూరు చేయించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. ఖమ్మం అభివృద్ధి అనేది మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అందించిన సేవల్లో కలికితురాయి అని చెప్పాలి. మొత్తానికి ఖమ్మం అభివృద్ధికి చిరునామా అనే అక్షర సత్యాన్ని నిజం చేసేలా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అందించిన సేవలు మన జిల్లాల మంత్రులకు, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తాయని చెప్పడంలో సందేహమే లేదు. ఏది ఏమైనా అభివృద్ధి తారక మంత్రం తో ఖమ్మం ప్రజలకు అందిస్తున్న సేవలను భట్టి పువ్వాడ అజయ్ కుమార్ అజేయుడు అసాధ్యుడే... అందుకే విజయం పత్రిక తరుపున, పాఠకులు తరుపున మంత్రి పువ్వాడ అజేయు ‘దే’ శుభాకాంక్షలు...**



## లకారంకు మోక్షం

ఖమ్మం నగరంలోని అత్యంత పార్క్ ఉన్న ఏకైక ప్లేస్ లకారం పార్క్.. గతంలో చిన్నపాటి చెరువుగా ఉండే ఈ లకారం చెరువును మంత్రి పువ్వాడ అజయ్ కుమర్ అద్భుతంగా నిర్మాణం చేశారు. లకారం పార్క్ ను తొలగించిన చుట్టూ చెరువును నిర్మాణం చేసి మిని రిజర్వాయర్ గా ఏర్పాటు చేసుకున్నారు. ఆ దిశగా లకారం ట్యాంక్ మారింది. ప్రస్తుతం పర్యటక ప్రాంతంగా మారింది.. ఈ లకారం ట్యాంక్ బండ్ ను అభివృద్ధి చేసింది మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాత్రమే.

### ప్రభుత్వ భవనాల నిర్మాణం



ఖమ్మం నగరంలో స్వంత భవనాలు లేవు. చాలా భవనాలు అద్దెలో నడుస్తున్నాయి. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు అద్భుతమైన ప్రభుత్వ భవనాలను ప్రభుత్వం మంజూరు చేసి నిర్మాణం చేసింది. జిల్లా కలెక్టర్ కార్యాలయం అద్భుతం. ప్రభుత్వ కార్యాలయాలు అద్భుతంగా నిర్మాణం చేశారు. ఖమ్మం కార్పోరేషన్ కార్యాలయంతో పాటు నూతన కలెక్టరేట్, పోలీస్ కమీషనర్, అసిస్టెంట్ కమీషనర్ కార్యాలయం, ఐటీ హాబ్ తో సహా అనేక భవనాలను అద్భుతంగా కట్టడాలు చేశారు.

### మున్నేరు బాధితులకు అండగా

ఈ ఏడాది ఖమ్మం మున్నేరు ఉద్రిక్తతంగా ప్రవహించింది. సుమారు 30 అడుగల మేరక కొనసాగిన మున్నేరు ఖమ్మం నగరాన్ని, నగర ప్రజలను, ప్రజాప్రతినిధులను భయోందోళనకు గురి చేసింది. దీంతో మున్నేరు వరద విషయంలో జాగ్రత్తలు తీసుకుని వరదల్లో చిక్కుకున్న 70 మంది ప్రజలను కాపాడిన ఘనత మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దక్కుతుంది. అంతే కాకుండా ప్రతి ఏడాది మున్నేరు పై ఇదే పరిస్థితి ఉందని, అందుకే ఆర్సీసీ వాల్ నిర్మాణం చేయాలని సీఎం కేసీఆర్ కు, మంత్రి కేటీఆర్ కు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చెప్పడం వెంటనే రెండు సైడ్ల వాల్ నిర్మాణం కోసం భారీగా నిధులు మంజూరు చేశారు. అంతే కాకుండా మున్నేరుపై తీగల వంతెనను నిర్మాణం చేయాలని భావించిన మంత్రి పువ్వాడ అజయ్ సీఎంను ఒప్పించి తీగల వంతెనను మంజూరు చేయించారు. అలాగే మద్దులపల్లి మార్కెట్ నిర్మాణం, ఖమ్మం మార్కెట్ అదనపు భవన నిర్మాణాలు, వైరా, మధిర మార్కెట్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. అంతేకాకుండా ముస్లీ సోదరలుకు షాదీఖానాను మంజూరు చేయించారు. ఇలా అనేక పథకాలకు శ్రీకారం చుట్టిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అద్భుతంగా గడిచిన నాలుగేళ్లపాటు మంత్రిగా అద్భుతంగా పనిచేశారని స్వయంగా ఎన్నికల కమీషన్ అధికారులు స్పష్టం చేశారు. అంతే కాకుండా ఖమ్మం ను చూసి నేర్చుకొండి అనడం ఎంతగానో సంతోషించానని మంత్రి నేరుగా విలేకర్ల సమావేశంలో చేప్పారు.

### పట్టున్న నాయకుడిగా

ఖమ్మం నగరంలో మంత్రిగా పనిచేస్తున్న పువ్వాడ అజయ్ కుమార్ అతి సామాన్యుడిగా జీవిస్తారు. ఖమ్మం గల్లీలో సైకిల్ పై సవారి చేశాడు. క్షేత్రస్థాయిలో పట్టున్న నాయకుడిగా, రాష్ట్ర రాజధానిలో గుర్తింపు ఉన్న లీడర్ గా, ప్రజా నాయకుడిగా, అందరివాడిగా, ఖ్మ్మం ప్రజానీకం హుదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్. విజన్ కు తిరుగులేని నేతగా, రాష్ట్ర రాజధాని తరువాత అభివృద్ధికి చిరునామ ఖమ్మంగా నిలిపారు. రెండవ రాజదానిగా పేరు వచ్చేంత ఖమ్మం గుమ్మం నిలిచిందంటే మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రజలకు అందించిన సేవలు అద్భుతం అని చెపోచ్చు. ఖమ్మం అభివృద్ధికి కంకణం కట్టుకుని మరీ నిస్వార్థమైన సేవలను అందిస్తున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్. అలాంటి నాయకుడికి ఖమ్మం జిల్లా నిరాజనం పలుకుతుంది.. వేలాధి మంది యువత మంత్రి పువ్వాడ అజయ్ వైపు వచ్చేస్తున్నారు. పార్టీ మొత్తం తమ వైపు తిప్పుకున్న నాయకుడు.